"ఫ్లార్ట్ ఇమ్మీడియేట్లీ!"

ఫ్లైట్ టెలిగ్రాం చూసి పరవశించి పోయాడు వెంకట్రామయ్య.

స్టాఫంతా అతని ఆనందంలో భాగం పంచుకున్నాక 'మరి మాకు పార్టీ లేదా' అన్నాడు గోపాల్.

'డ్రై ఆర్ వెట్—ఏది కావాలంటారు? నాకేమో వెట్ పార్టీ కావాలి' పెద్దగా నవ్వాడు ఆంజనేయులు.

మెజారిటీవర్గం ఆంజనేయులకి వోటువేశారు.

'అంతమందికి వెట్ అయితే ఆరిపోతాడు రాముడు' సానుభూతి చూపించాడు జాన్.

'ఆర్డరిచ్చి రానా?' జాన్ మాట పట్టించుకోకుండా తొందరపడసాగాడు రెడ్డి.

సాయంత్రం అయిదయింది. వెంకట్రామయ్య ఇంటికెళ్ళి ఏకంగా ప్రయాణమై సూట్‌కేసు తీసుకొని 'హోటల్ మంజూ' చేరుకున్నాడు. అప్పటికే బాంక్ గుమాస్తాలందరూ అక్కడ హాజరై రాముడి రాక కోసం ఎదురు చూస్తున్నారు.

కాసేపటికి పార్టీ మొదలైంది.

అందరూ తాగి తిని మూతులు తుడుచుకొని రాముడికి సెండాఫ్ ఇవ్వటానికి స్టేషన్‌కేసి బయలుదేరారు. అందులా లభై మూడు రూపాయలు బిల్లు చెల్లించి (మరో సందర్భంలో అయితే గుండెలు బాదుకునేవాడు) చిరునవ్వుతో బయట పడ్డాడు.

స్టేషన్ చేరుకునేసరికి అర్ధరాత్రి పన్నెండు అయింది.

మరో అరగంటకి ట్రైన్ వచ్చింది.

రిజర్వేషన్ లేకపోయినా, కండక్టర్‌తో తాగిన మైకంలో దెబ్బలాడి, అతన్ని బెదిరించి రాముడ్ని రైలెక్కించి వీడ్కోలు చెప్పారంతా.

రైలు మద్రాసు చేరుకునేసరికి తెల్లవారింది. హుందాగా రైలు దిగి, లాడ్జిలో గది తీసుకొని కాలకృత్యాలు తీర్చుకొని, టాయ్‌లెట్ అయి, టాక్సీ ఎక్కి టెలిగ్రాం ఇచ్చిన 'త్రివేణీ పిక్చర్' ఆఫీసుకు బయలుదేరాడు.

వెంకటరాముడు పట్టభద్రుడు. బాంక్ ఉద్యోగి. మాంచి పొడగరి. ఎత్తుకు తగ్గ లావు. నగవాళ్ళకి పైరం ముద్దొచ్చే అందమైనవాడు. జీతం వచ్చిననాడే రాముడు సిగరెట్ కాలుస్తాడు. ఆ సిగరెట్ కూడా పేకాటలో కాలుస్తాడు. ఆ పేకాట ఏ అలివేణి ఇంట్లోనో, కృష్ణవేణి ఇంట్లోనో ఆడతాడు. ఆ అలివేణి లేదా కృష్ణవేణి ఇంటికి కాస్త మందు పుచ్చుకున్నప్పుడే వెళతాడు. అంతకుమించి మరే చెడ్డ అలవాటులేని వాడు రాముడు. ఇవి క్లుప్తంగా అతని క్వాలిఫికేషన్స్.

సినిమాల్లో నటించాలనే ప్రబలమైన కోర్కెతో నాలుగైదు వేల రూపాయలు కేవలం మద్రాసు, హైదరాబాదు రాకపోకలకి, ఫోటోలకి తగలేసి ఉన్నాడు. ఇది అతని స్పెషల్ క్వాలిఫికేషన్.

'నమస్కారమండి.'

'నోరండి. నా పేరు వెంకట్రామయ్యకదూ.'

'అవును. అది చాలా పెద్ద పేరు. అంచాత దాన్నిమధ్య కట్ చేశాను. మీరు 'వెంకట్' అని పిలవండి'.

నిర్మాత కామేశం నవ్వాడు మెల్లగా. 'మీ ఫోటోలు చాలా బాగున్నాయి. మీరు స్క్రీన్ టెస్ట్ చేసుకోవాలి. అందులో కూడా మీకు వచ్చితే మా పిక్చర్‌లో మంచివేషముంటుంది మీకు.'

'థాంక్యూ సార్!'

'అన్నట్టు మీ రిదివరలో ఏ సినిమాలోనైనా నటించారా?'

'లేదండి. అందరూ నా పెర్సనాలిటీ మెచ్చుకున్నారు కాని ఎవ్వరూ వేషాలివ్వలేదు.'

'అలాగా, పోనీ నాటకానుభవం ఉందా?'

'లేదండి. మీరెలా డైరెక్టు చేస్తే అలా చెయ్యగలను. ఆ నమ్మకం నాకుంది.'

'ఆ నమ్మకం మీకక్కర్లేదు. మాకుండాలి. సరే. స్క్రీన్ టెస్ట్‌కు రెడీకండి.'

మరుసటిరోజు టెస్టు పూర్తయింది.

వెంకట్రామయ్య సెలెక్టయ్యాడు.

అతని ఆనందాని కవధుల్లేవు.

'ఈ నెలాఖరులో షూటింగ్ ప్రారంభమవుతుంది. మీకు కచ్చితమైన తేదీ తెలియచేస్తాం.'

'వోకే, సార్!'

నిర్మించబోయే చిత్రం కలర్‌లో భారీ ఎత్తున తీస్తున్నాడు కామేశం. ఎంతో పెట్టుబడి కావాలి. నటీనటులు కూడా అంతో ఇంతో పెట్టుబడి పెడితే వారికక్కడా బాధ్యత ఉంటుంది. నిర్మాతతో బాగా సహకరించగలరు.

ఇదే సంగతిని మొహమాటం లేకుండా వివరించి చెప్పాడు కామేశం.

'అంటే నాకు మీరిచ్చే బదులు నేను మీకు డబ్బు లివ్వాలన్నమాట.'

'అవును.'

'ఎంతివ్వాలంటారు?'

'మీ శక్తినిబట్టి. డబ్బునుబట్టి పాత్ర ఉంటుంది.'

నిరుత్సాహపడ్డాడు రాముడు. ఇంతవరకు వచ్చాక వెనక్కి తగ్గటం నామోషి అనిపించింది. ఒక క్షణం ఆలోచించాడు. 'సరి పేరిస్తాను, సార్!'

'ఆల్‌రైట్. దానికి తగ్గ వేషమే ఇస్తాం. అన్నట్టు మీ స్క్రీన్ టెస్టులకు అయిదు వందలైంది.'

వెంకట్రామయ్య మాట్లాడకుండా అయిదు వచ్చ కాగితాలు తీసిచ్చి, కామేశం దగ్గర సెలవు పుచ్చుకొని, లాడ్జికెళ్ళి, గది ఖాళీచేసి సెంట్రల్ చేరుకున్నాడు.

'అయితే మళ్ళీ పార్టీ ఇచ్చుకోవాలి.' మద్రాసులో జరిగిందంతా రాముడు చెప్పగా విని అన్నాడు ఆంజనేయులు.

తన జేబులోంచి పైసా ఖర్చుపెట్టకుండా ఇతర్ల డబ్బుతో బ్రహ్మాండంగా తాగి తిని పెక్కే రకం ఆంజనేయులు. ఇతర్లకి వేటుదళ్ళిస్తూ దానిమీద వక్కీలు గడిస్తూ నున్నటి బట్టతో నల్లని రంగుతో (చీకట్లో వుంటే గుర్తుపట్టలేరు) నిగనిగలాడుతూ హుషారుగా జీవితం గడిపేస్తున్నాడు ఆంజనేయులు.

అతని పట్టుదలతో పార్టీకి అయిదొందలు వూడింది రాముడికి.





# ...పిచ్చోడు

...ళ్ళబండి శ్రీనివాసన్

ఒకనాడు—

షూటింగ్‌కు రమ్మని టెలిగ్రాం వచ్చింది.

మహదానందంతో మద్రాసు వెళ్ళాడు రాముడు పదివేలు చేతపట్టుకొని. హీరో అన్నగా మంచి వేషమిచ్చారు. అంటే సెకండ్ హీరో పాత్ర. ఎగిరి గంతేశాడు వెంకట్రాముడు. సెకండ్ హీరోయిన్ నూతన తార పద్మ రాముడికి జోడి.

ఇరవై రోజులు వరసగా రాజమండ్రి, హైద్రాబాద్‌లో షూటింగ్ జరిగింది. ప్రసిద్ధ కేబరే డేన్సర్ ప్రసన్నతో క్లబ్ సీనులోని రాముని నటన హైలైట్ అన్నారు చూసినవారంతా. పద్మతో లవ్ సీనులోని నటన బ్రహ్మాండమన్నారు. వర్ధమాన నటుడు వెంకట్ అనే శీర్షిక కింద ఒక సినిమా పత్రిక తెగపొగడకపోయినా మంచి భవిష్యత్తుగలవాడని కామెంట్ చేసింది. చివరి షెడ్యూల్ క్లైమాక్స్ సీను అమలాపురంలో జరిగింది. లాంచీలో దుండగులతో హీరోతోపాటు రాముడు ఫైటింగ్ సీన్‌లో పాల్గొన్నాడు కానీ పాపం అతని కుడిచేయి విరిగింది. వెంటనే రాముడ్ని పుత్తూరు పంపారు.

కట్టు కట్టించుకొని హుటాహుటిగా అమలాపురం చేరాడు రాముడు.

షూటింగ్ జరుగుతున్న జాడలే లేవు.

ఆశ్చర్యపోయాడు.

తమకి బస ఏర్పాటు చేసిన నాయుడింటికి వెళ్ళాడు.

'సమయానికి మీరు కారిచ్చి నన్ను పుత్తూరు పంపారు.' కృతజ్ఞతలో నిండిన చూపులు విసిరాడు రాముడు.

నాయుడు మందహాసం చేసి మీసా లొకసారి రుద్దుకొన్నాడు

'వీళ్ళంతా ఏమయ్యారు?'

'షూటింగ్ పూర్తయింది. హైద్రాబాద్ వెళ్ళారు.' 'మీరెందుకెళ్ళారన్నట్లు' చూశాడు నాయుడు.

క్షణాలమీద హైద్రాబాదు చేరుకోవాలను కున్నాడు. కానీ బస్సులు వెంటనే దొరక్క, రైలు అందినా, సీటు దొరక్క అతికష్టమ్మీద రాజధాని చేరుకున్నాడు.

కామేశం కనిపించాడు.

'మరి మీరేమో పుత్తూరు వెళ్ళారాయె. ఎప్పుడొస్తారో తెలీక, ఖర్చులు తప్పుకోవచ్చునంటే, బడ్జెట్ చాలక, ఎడిటింగ్‌లో మీతో అవసరం లేకుండానే పిక్చర్ పూర్తిచేసేశాం.'

ఆ మాటలకి నీరు కారిపోయాడు వెంకట్రాముడు.

చేసేదేం లేక లాడ్జివేపు దారిపట్టాడు.

'హలో బాగున్నారా? మీ చెయ్యి ఎలాగుంది?'

పలకరించింది పద్మ. సినిమా సంగతులెన్నో మాట్లాడుకుంటూ ఆటోలో వెళ్ళారు. తన గదిలోకి ఆహ్వానించాడతను. ఆమె అతన్ని అనుసరించింది. ఆవేళ రాత్రంతా ఆమె అతనితో గడిపింది.

తెల్లవారింది.

వెంకట్రాముడు నిద్రలేచాడు.

విజయ
మాస పత్రికలో
సంచలనం సృష్టించిన
శ్రీప్రసాద్
చారిత్రాత్మక నవలలు

ఆర్య చాణక్య ..10.00
రోషనారా ..8.00
అఫ్జల్ ..10.00
యుగంధర్ ..12.00

ఇప్పటికే
వేయి కాపీలు పైగా
అమ్ముడై
మీ అభిమానాన్ని
చూరగొన్న పుస్తకాలు.

నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరురోడ్, విజయవాడ-2


పద్మలేదు. గదంతా కలియచూశాడు. ఆమె జాడలేదు. సూట్‌కేసు తెరిచి ఉంది. ఆత్రంగా అటువేపు వెళ్ళాడు. బట్టలు, పర్సు మాయమయ్యాయి. టేబుల్ మీద రిస్టువాచి అదృశ్యమయింది. చివరికి స్టాండ్‌కి తగిలించిన పేంట్, షర్టు, టవల్ అన్నీ పోయాయి.

రాముడిపుడు డ్రాయరు బనియన్‌తో ఉన్నాడు.

ఏడుపొచ్చింది. గట్టిగా అరవాలనిపించింది.

అంతలో రూంబాయ్ వచ్చాడు.

'పద్మని చూశావా?'

'ఆవిడెవరు?'

'ఓ . నీకు తెలియదులే. ఆమె మహానటి.... బ్రదర్! నీవు నా కోసాయం చేస్తావా?'

'ఏమిటో చెప్పండి, సార్!'

పద్మ తనని నిలువుదోపిడి చేసిందని విషాద వదనంతో చెప్పుకున్నాడు. 'నీ లుంగీ షర్టు ఇస్తావా? అలా బయటకెళ్ళి డబ్బులు తెచ్చుకుంటాను!' రాముని కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

'నన్ను నమ్ము బ్రదర్! నీ బట్టలు వాపస్ చేస్తాను. ఇస్తావా?'

జాలిపడ్డాడు రూంబాయ్.

మరో పదినిమిషాల్లో బట్టలు తెచ్చిచ్చాడు.

వెంకట్రాముడు అవి వేసుకొని ఆర్టీసీ బస్టాండ్ వేపు వెళ్ళాడు కాలినడకతో. కాఫీలేదు. తిండిలేదు. సిగరెట్ లేదు. సాయంకాలం అతనికి తెల్సిన వ్యక్తి బస్సెక్కుతుంటే ఆపి రెండొందలు బదులు తీసుకున్నాడు. పేవ్‌మెంటు మీద అమ్మే వాళ్ళదగ్గిర ఒక పంచె, లాల్చీ కొన్నాడు. హోటల్ బిల్లు చెల్లించి, రూంబాయ్‌కి బట్టలిచ్చి ధన్యవాదాలు చెప్పుకొని ఇంటిదారి పట్టాడు.

పుత్తూరు కట్టుతో దర్శనమిచ్చిన రాముడ్ని చూసి బ్యాంక్ స్టాఫంతా నివ్వెరపోయారు.

చెయ్యి ఎలా విరిగింది?

పుత్తూరు కట్టేనా?

అమలాపురంనుంచి ఎప్పుడొచ్చావ్?

క్లైమాక్స్ సీను బాగా వచ్చిందా?

పిక్చర్ ఎప్పుడు రిలీజవుతుంది?

ప్రశ్నల వర్షం కురిపించారు. వెంకట్రాముడు నెమ్మదిగా ఓపిగ్గా అందరికీ సమాధానాలిచ్చాడు. షూటింగ్ విశేషాలు, తన పట్టి పూసగుచ్చినట్లు చెప్పాడు కాని పద్మతో తను చెప్పపోయిన సంగతులేవీ చెప్పక గుండెలో దాచుకున్నాడు. తను మహానటుడైనపుడు 'మీ జీవితంలో మరుపురాని సన్నివేశమేది' అని పత్రికలవారు ప్రశ్నించినపుడు— పద్మతో తను గడిపిన విషయం చెప్పాలని తన మనసులో పదిలపరచుకున్నాడు.

వారం రోజులు గడిచాయి. వెంకట్రాముడు పుత్తూరువెళ్ళి రెండో కట్టు కట్టించుకొని వచ్చాడు. మరో వారానికి ఆ కట్టు తీయించుకున్నాడు. కాని చెయ్యి నొప్పి మాత్రం తగ్గలేదు. ఎక్స్‌రే తీయించాడు. ఎంతోమంది డాక్టర్లకి చూపించి వైద్యం చేయించుకున్నాడు. నొప్పి పెడుతూనే ఉంది. బరువైన వస్తువులేవీ కుడి చేత్తో ఎత్తలేకపోతున్నాడు.

మూడునెల్లు గడిచాయి. పిక్చరు రిలీజు విషయం తెలియరాలేదు. బంధువులు, స్నేహితులు పిక్చర్ కోసం కళ్ళలో వత్తులేసుకొని ఎదురు చూస్తున్నారు.

'ఇంతకూ సినిమాలో నటించినందుకు ఏమిచ్చారు?' అంది భార్య.

'పదివేలిచ్చారే.'

తనే పదివేలిచ్చి వేషం తీసుకున్న విషయం భార్యకి తెలియదు.

'ఆ డబ్బేం చేశారు?'

బ్యాంక్‌లో జమకట్టాను.

సంబరపడిపోయిందామె.

ఒకరోజు—

ఒక సినిమా పత్రికలో రాముడు నటించిన సినిమాలోని ఒక స్టిల్ పడింది. హీరో పక్కనే రాముడు కొడవలి పట్టుకొని నిల్చుని ఉంటాడు. కాని అచ్చయిన ఫోటోలో రాముడు లేడు. అతని చేతిలోని కొడవలి మాత్రం కనపడుతోంది.

తన బొమ్మ కనపడనందుకు బాధపడలేదు వెంకట్రాముడు. స్టిల్‌లో ఉన్న తన కుడిచేతిని చూశారా అని అందర్నీ అడగటం ప్రారంభించాడు. ఆ సినిమా పత్రిక కాపీలు తనే స్వయంగా ఒక పది కొని బంధువులకి, స్నేహితులకి పంపిపెట్టాడు.

తను కొడవలి పట్టుకొన్న తీరు ఎలా ఉందో చూశారా అని పాత డబ్బా వాయించుకుంటూ

## చాతుర్యం

**నీకు ఎంత పాండిత్యం, మాట చాతుర్యం ఉండి ప్రయోజనం లేదు. కనీసం ఒక్క ఆడదాని ప్రేమ సంపాదించ లేనివాడి పాండిత్యం చాతుర్యం నిరుపయోగం.**

— షేక్స్‌పియర్

ఒక వారంరోజులు సంతోషంతో గడిపేశాడు. మరో నెలకి పిక్చర్ సెన్సార్‌కు వెళ్ళిందని తెలుసుకున్నాడు పత్రికాముఖంగా. సెన్సార్‌నుంచి రాగానే తెలుపమని—తనొచ్చి ఒకసారి పిక్చర్ చూస్తానని కామేశానికి ఉత్తరంమీద ఉత్తరం రాశాడు కాని ఆ మహానుభావుడ్నించి జవాబు లేదు. ఆ తర్వాత నెల్లో పిక్చర్ రిలీజైంది.

ఉదయం ఆటతో ప్రారంభం.

ఉదయం ఎనిమిదికి కాని లేవని వెంకట్రాముడు ఆవేళ తెల్లవారు జామున నాలుగున్నరకే లేచాడు. బంధుమిత్రాదుల ఇళ్ళకి వెళ్ళి వాళ్ళందర్నీ నిద్రలేపి పదింటికే థియేటర్ దగ్గరికి రమ్మని చెప్పి వచ్చాడు.

రాముడు థియేటర్‌లోకి వెళ్ళాడు. మానేజర్‌తో తన్ను తాను పరిచయం చేసుకున్నాడు. ఆయన సంతోషంతో కరచాలనం చేసి గోల్డ్‌స్పాట్ తెప్పించి గౌరవించాడు. ఒకగంట ముందుగానే రాముడు అడిగినన్ని టిక్కెట్లు ఇచ్చేశాడు డబ్బులు తీసుకుని.

సినిమా మొదలైంది.

హుందాగా ఠీవిగా భార్య పక్కన కూర్చుని పిక్చర్ చూడసాగాడు వెంకట్రాముడు.

విశ్రాంతి అయింది.

శుభం అయింది.

కాని రాముడెక్కడ కనిపిస్తాడోనని ఇంతలేసి కళ్ళున్ని చేసి చూసిన బంధుమిత్రాదులు—అతనెక్కడా పిక్చర్‌లో కనపడకపోవటంతో నిరాశ చెందారు. కొందరు హేళన చేశారు. కొందరు నవ్వాపుకోలేక పోయారు. కొందరు 'ప్చ్' అన్నారు. పాపమన్నారు కొందరు.

'ఇంతకూ ఈ పిక్చర్‌లోనేనా మీరు ఆక్ట్ చేసింది?' ప్రశ్నించింది భార్య నిట్టూర్చి.

హతాశుడయ్యాడు వెంకట్రాముడు. అతని మనసు ఘూర్ణిల్లింది. గోడు గోడున ఏడ్చేసుకున్నాడు గుండెల్లోనే. 'తనపదివేల వేషం ఏమైనట్టు? కుమ్మరి పురుగులా ప్రశ్న బుర్రని తొలిచి వేస్తోంది. దిగులుపడ్డాడు. క్రుంగిపోయాడు. ఎవరికీ జవాబు చెప్పకుండా చకచకా నడిచి పోయాడు.

బాంక్‌కు నాలుగు రోజులు సెలవు గీకాడు. అలివేణి ఇంట్లో అడుగుపెట్టాడు. చీకట్లు ముసురుకొన్నాక బయటపడ్డాడు. తాగిన మైకంలో సెకండ్ షోకి వెళ్ళాడు.

గోడకి తగిలించిన ఒక ఫోటోకి హీరో పూల మాలవేసి ఒక క్షణం బరువుగా నిట్టూరుస్తాడు ఆ ఫోటోలో తనున్నాడు. అవును. ఆ ఫోటో తనదే.

అవునా, కాదా? అనుమానం పెరిగింది మళ్ళీ. మర్నాటి రోజు ఉదయం ఆటకి వచ్చి నిర్ధారణ చేసుకోవాలనుకున్నాడు. కాని ఆ పిక్చర్ ఆ రోజు తోనే ఎత్తిపోయింది. మొత్తం నాలుగాటలాడి రెండో రోజు డబ్బా వాపస్ పోయిందంటే చిత్ర సీమలో ఒక రికార్డు సృష్టించిన చిత్ర మది.

'మరి తను నటించిన సన్నివేశాలన్నీ ఏమయ్యాయి?'

ఉండబట్టలేక హైదరాబాద్ వెళ్ళాడు.

కామేశాన్ని కల్సి దబాయించాడు.

తనిచ్చిన పదివేలు వాపస్ చేయమన్నాడు.

రాముని ఆవేశం చల్లారాక కామేశం మెల్లగా అన్నాడిలా: 'మీరు ఆక్ట్ చేసిన సీనన్నీ ఎడిటింగ్‌లో కొంత, సెన్సారులో కొంత కట్ అయిపోయింది. స్టోరీ దెబ్బతింటుందని—ఓ రకంగా మీరు చనిపోయినట్లు ఒక షాట్ చూపించి, హీరోచేత ఫోటోకి పూలహారాల వేయించాం. ఏమ్చేం చేయమంటారు చెప్పండి. మరో పిక్చర్‌లో మీకు తప్పక హీరో వేషమే ఇస్తాను. టేకిటీజీ.''

ఒళ్ళు మండిపోయింది వెంకట్రాముడికి. చాచి లెంపకాయ కొట్టాలనుకున్నాడు. కాని ఆ పని చేయలేక చేతులు పిండుకొని ఎంప్పుగా నడిచాడు.

అంత జరిగినా రామునిలో సినిమా పిచ్చి పోలేదు.

నూతన నటీనటులు కావాలని ప్రకటనలిచ్చే వారికి ఫోటోలు పంపుతూ సినిమా ఛాన్స్‌కోసం ఎదురు చూస్తూనే ఉన్నాడు. *


# బినాకా పిల్లల టూత్‌బ్రష్‌లు



బినాకా
బేబీ టూత్‌బ్రష్






బినాకా
జూనియర్ టూత్‌బ్రష్



## మీ ముద్దుల పట్టిలాగే మీ పిల్లల పళ్ళకి కోమలమైన సంరక్షణ.

ఈ సుతిమెత్తని, గుండ్రటి కొనలు పిల్లల కోమలమైన చిగుళ్ళకు సంరక్షణని యిస్తాయి. చిన్న చిన్న చేతులూ, చిట్టి నోటికోసం హేండిల్, హెడ్ ప్రత్యేకంగా డిజైను చేయబడినాయి.

గుర్తుంచుకోండి, అన్ని బినాకా టూత్‌బ్రష్‌ల యొక్క భద్రమైన 'గుండ్రటి కొనలు', చిగుళ్ళను ఏ మాత్రం గాయపరచవు.



మామూలు బ్రష్‌ల కొనలైతే చిగుళ్ళను గాయపరుస్తాయి.

ULKA-BT-2/80 TEL

**మీ పిల్లలకి కావాలి బినాకా యిచ్చే సంరక్షణ.**